19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 27 ఆగస్టు 2025 పేజీలు : 8

## అర్హులకు సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల,ఆగస్టు 26** : నిజమైన అర్హులకు సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం జగిత్యాల పట్టణంలోని 29వ వార్డులో పలువురు లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా భూమిపూజ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్నామని, ఏలాంటి బేధాలు లేకుండా అర్హులైన వారికే ఇందిరమ్మ ఇండ్ల గృహ నిర్మాణ కార్యక్రమం అమలు చేస్తున్నామని, ఆడంబరాలకు పోకుండా ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయంతో 600 చదరపు అడుగుల గృహ నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు దుర్గయ్య, రమేష్ రావు, నాయకులు పెద్దులు, రాజు, శేఖర్, భీరం రాజేష్, గుండ మధు, గిరిధర్, రాంనారాయణ, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



### ప్రజలకు అందుబాటులో ఉంటూ

## సేవలందించాలి

**జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 26:** పోలీస్ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలందించాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మంగళవారం జగిత్యాల రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డ్స్ ను, పరిసరాలను తనిఖీ చేశారు. సర్కిల్ కార్యాలయానికి సంబంధించిన సర్కిల్ ఇన్ఫర్మేషన్ బుక్ , క్రైం రికార్డు , ప్రాపర్టీ రిజిస్టర్, పిటిషన్ రిజిస్టర్లను పరిశీలించారు. సర్కిల్ పరిదిలో నమోదవుతున్న గ్రేవ్ కేసులు, అండర్ ఇన్వెస్టిగేషన్ ఉన్న కేసులలో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్, ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. గ్రేవ్ కేసులలో ఫోక్సో కేసులలో నిందితులకు శిక్షలు పడే విధంగా క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని సూచించారు. ఎస్ఓపీ ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. 5ఎస్ ఇంప్లిమెంటేషన్ ని పరిశీలించి ఫైలు సక్రమమైన పద్ధతిలో ఉంచాలని, 5

-2లో

## దేశానికే ఆదర్శంగా తెలంగాణను తీర్చిదిద్దుతాం

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు
- త్వరలో రూ.33 కోట్ల చేనేత రుణాల మాఫీ
- సిరిసిల్ల కే కన్వెన్షన్ హాల్ లో నేతన్న పొదుపు, నేతన్న బీమా పథకాల పంపిణీలో మంత్రి తుమ్మల
- హాజరైన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్, ఎస్పీ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 26 :** దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దు తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కే కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన నేతన్న పొదుపు, నేతన్న బీమా పథకాల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చేనేత, జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ 10 సంవత్సరాల కాలంగా ఉన్న బకాయిలను ప్రజా ప్రభుత్వం విడుదల చేస్తుందని అన్నారు. నేత కార్మికుల కోరిక మేరకు లక్ష రూపాయల రుణ మాఫీ వర్తింప చేస్తున్నామని, 33 కోట్ల చేనేత రుణాలను రాబోయే క్యాబినెట్ సమావేశంలో మాఫీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. వేములవాడలో నూలు డిపో ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 2500 మెట్రిక్ టన్నుల నూలు 100 సొసైటీలకు సరఫరా చేయడం జరిగిందని వెల్లడించారు. నేతన్న చేయూత, నేతన్న పొదుపు, నేతన్న బీమా వంటి అనేక పథకాల బకాయిలను జమ చేస్తున్నామని అన్నారు. ఆర్థిక వ్యవస్థ ఇబ్బందికరంగా ఉన్నా పేద ప్రజలపై పన్నుల భారం మోపకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన ఒక్కో హామీ అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, ఉచిత ప్రయాణానికి 6680 కోట్ల రూపాయలు చెల్లించిందని, మహిళలకు 200 కోట్ల జిరో టికెట్లు జారీ చేశామని, మనల్ని చూసి పక్క రాష్ట్రాలు కూడా ఈ పథకాన్ని అమలు చేస్తున్నాయని అన్నారు. సన్న వడ్లు పండించే రైతులకు క్వింటాళ్ల 500 రూపాయల బోనస్ ఇచ్చి ప్రోత్సహిస్తున్నామని,

-2లో

## జగిత్యాల నుంచే జర్నలిస్టుల పోరుయాత్ర





- సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ జాప్యం తగదు
- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య
- జగిత్యాల టీడబ్ల్యూజేఎఫ్‌లో భారీగా చేరికలు

**చురకలు ప్రతినిధి,జగిత్యాల, ఆగస్టు 26:** జర్నలిస్టుల సమస్య లను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయడం తగదని, దీర్ఘ కాలిక సమస్యలను వెంటనే పరిష్కరించా లని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అయినా, జర్నలిస్టుల సమస్యలను ఇంత వరకు పరిష్కరించలేదని ధ్వజమెత్తారు. ప్రభుత్వ జాప్యాన్ని నిరసిస్తూ త్వరలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల జన చైతన్య యాత్ర చేస్తామని, ఈ యాత్ర జగిత్యాల నుంచే ప్రారంభిస్తామని ఆయన ప్రకటించారు. సమస్యలపై సమిష్టి పోరాటానికి జర్నలిస్టులు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చా రు. మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని రూబీ ఫంక్షన్ హాలులో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా సర్వసభ్య సమావేశం, జర్నలిస్టుల జాయినింగ్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ

-2లో

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో వినాయక వ్రతం




**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 26:** విఘ్నేశ్వరుని నవరాత్రి ఉత్సవాలు చాలా పవిత్రమైన మని మరియు ఆనందాన్ని కలిగిస్తాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల నిర్వాహకులు డాక్టర్ వి.వనజానరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో పండుగ మాతవరణాన్ని తలపించే విధంగా ఏర్పాటు చేసినటువంటి శ్రీ వినాయక వ్రత ఉత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని చేసి అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ తల్లిదండ్రుల ప్రేమకు ప్రతీక, సోదర భావా నికి నిర్వచనం అయిన విఘ్నేశ్వరుడిని అన్నివేళల్లో పూజించడం చాలా శ్రేయస్కరమని మరియు శు భఫలాలు ఇస్తాయని వారు అభిప్రాయపడ్డారు విఘ్నేశ్వరుడు ముల్లోకాలకు అధిపతి అని ఏ పూజ ప్రారంభించిన గాని గణపతి పూజ ప్రారంభంలో నిర్వహించడం, మొట్టమొదటగా ఆరాధించడం గణపతి యొక్క విశిష్టతను మనకు తెలియజేస్తున్నదని వారు తెలియజేశారు. వినాయకుని జన్మదిన మరియు ఈ వేడుకలను ఆకాశమే హద్దుగా అన్నట్టుగా మన దేశంలోనే కాకుండా విదేశాల్లో సైతం చాలా శోభయమానంగా కుటుంబ సభ్యుల నడుమ నిర్వహించుకోవడం చాలా గొప్ప విషయమని వారు చెప్పారు. తొమ్మిది రోజులపాటు స్వామివారి ఉత్సవాలు వివిధ రకాల పూజలతో స్వామివారిని కొలుస్తూ వివిధ రకాల ద్రవ్యాలతో సైతం స్వామివారిని పూజించడం గొప్ప విషయం అని వారు తెలిపారు. గణపతి నవరాత్రి ఉత్సవాలు రాగానే యువతలో ఒక రకమైనటువంటి ఉత్సాహం ఏర్పడుతుందని ముఖ్యంగా యువత వేడుకలను చాలా ఐక్యతతో ప్రేమ - భక్తిశ్రద్ధలతో

-2లో

## ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి



**చురకలు విలేఖరి వీణవంక ఆగస్టు 26 :** వీణవంక మండలంలోని అన్ని గ్రామాలలో గణేష్ మండపాలను ఏర్పాటు చేసే ఉత్సవ నిర్వాహకులు భద్రతా బందోబస్తు కోసం గణేష్ ఆన్లైన్ యాప్ వివరాలు నమోదు చేసి పోలీస్ స్టేషన్లో అందజేయాలని జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం వీణవంక ఎస్ఐ తిరుపతి ఆధ్వర్యంలో వినాయక మండపాల నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమా వేశానికి హాజరైన సీఐ లక్ష్మీనారాయణ మాట్లాడారు.భద్రత దృష్ట్యా ఏదైనా సమాచారం నేరుగా పోలీస్ స్టేషన్ గాని 100 కి ఫోన్ చేసి సమాచార ఇవ్వాలని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు తెలియజేశారు.ఈ ఆన్లైన్ https://policeportal.tspolice.gov.in/index.htm యాప్లో వివరాలు నమోదు చేసి పోలీస్ స్టేషన్ ఇవ్వాలి.డీజే సౌండ్స్ బాక్స్ పెట్టినట్లయితే కఠిన చర్యలు చెల్లిం చారు.రాత్రి 10 గంటల వరకు మాత్రమే సౌండ్ బాక్స్ పెట్టాలని కోరారు. ఇలాంటి సంఘటన జరగకుండా సంతోషంగా జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్, పోలీస్ సిబ్బంది, నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఉచితంగా మట్టి గణపతుల పంపిణీ చేసిన లయన్స్ క్లబ్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 26 :** ఎల్లారెడ్డిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణహిత,మట్టితో తయారుచేసిన వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. గొల్లపల్లి బస్టాండులో 108 విగ్రహాలను ఎల్లారెడ్డిపేట బస్టాండ్ లో 108 విగ్రహాలను మొత్తం 216 విగ్రహాలను పంపిణీ చేశారు. స్థానికులకు మట్టితో తయారు చేయబడినటువంటి విగ్రహాల ఆవశ్యకతను గురించి, పర్యావరణ పరిరక్షణ గురించి అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట్ లయన్స్ క్లబ్ బాధ్యులు పయ్యావుల రామచంద్రం, ముత్యాల శ్రీనివాస్ రెడ్డి, సద్ది లక్ష్మారెడ్డి, పాటి దేవయ్య,ముత్యాల కృష్ణారెడ్డి, నంది కిషన్,రావుల ముత్యంరెడ్డి, మెకానిక్ సాంబన్న,దుంపెన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలి

**మొదటి పేజీ తరువాయి......** ఎస్ఇంప్లిమెంటేషన్ చేయాలని సూచించారు. సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో శాంతి భద్రతల పరిరక్షణకు ఆయా ఎస్సైల ద్వారా చర్యలు తీసుకోవాలని సీఐ సుధాకర్ కు సూచించారు. తరచుగా సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్లను తనిఖీ చేయాలని, సిబ్బంది పనితీరును నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు. సర్కిల్ పరిధిలోని రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ఈ సందర్భంగా సర్కిల్ ఆఫీస్ ఆవరణలో ఎస్పీ మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ రఘు చందర్,డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, జగిత్యాల రూరల్ సిఐ సుధాకర్, ఎస్సైలు సధాకర్, సుధీర్ రావు, గీత, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో వినాయక వ్రతం

**మొదటి పేజీ తరువాయి......** నిర్వహిస్తారని చెప్పారు. మన దేశంలో ముంబైలో, మన రాష్ట్ర రాజధాని హైదరాబాద్లో సైతం ఈ వేడుకలు ఆకాశమే హద్దుగా అన్నట్లుగా నిర్వహిస్తారని వారు చెప్పారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకొని తల్లిదండ్రుల యొక్క ఆశయాలను నెరవేర్చే విధంగా ముందుకు పయనించి సమాజానికి దిక్సూచి గా ఉండాలని వారు సూచించారు.విద్యాసంస్థల్లో ఈ సాంప్రదాయాన్ని కొనసాగించడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని ఈ సంవత్సరం సైతం విద్యార్థుల నడుమ ఉత్సవాలను చాలా శోభయమానంగా నిర్వహించడం భావిస్తున్నామని చెప్పారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటు వంటి గణేశుని చరిత, నవరాత్రి ఉత్సవాల వైభవం నాటికలు చాలా ఆకట్టుకున్నాయి ప్రాంగణాన్ని శోభయమానంగా అలంకరించి పండుగ వాతావరణ ఆని రెట్టింపు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశానికే ఆదర్శంగా తెలంగాణను తీర్చిదిద్దుతాం

**మొదటి పేజీ తరువాయి...** పేద ప్రజలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాలతో దేశంలో 2 కోట్ల 80 లక్షల టన్ టన్నుల ధాన్యం పండిస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని మంత్రి తెలిపారు.దేశానికే తెలంగాణ రాష్ట్రం మోడల్ గా నిలిచిందని అన్నారు. 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, మహిళలకు 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, రెండు లక్షల రైతు రుణమాఫీ పూర్తి చేసామని, 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు జమ చేసామని, అన్ని రకాల పరిశ్రమలు, గృహ అవసరాలకు 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు.వస్త్ర పరిశ్రమలు ఆధునిక సాంకేతికతను పెంచేందుకు హ్యాండ్లూమ్ యూనివర్సిటీ (ఐ.ఐ.ఐ.హెచ్.టి) ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. మహిళలు గౌరవంగా స్వీకరించేలా నాణ్యమైన చీరలు తయారు చేయాలని 450 రూపాయలు ఒక్క చీర పై ఖర్చు చేస్తూ 65 లక్షల మంది మహిళా సంఘాల సభ్యులకు రెండు చీరలు చొప్పున పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.అనంతరం సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, చేనేత పవర్ రూం కార్మికులను ఆదుకోవాలని ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చర్యలు చేపట్టారని అన్నారు. ప్రభుత్వం ఆర్థిక స్థితిగతులను బాగు చేస్తూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు.విద్య పై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ పెట్టారని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ప్రత్యేకంగా అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. 6 నుంచి ఇంటర్ వరకు సంక్షేమ గృహాల్లో చదివే పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించేందుకు డైట్ చార్జీలు పెంచామని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 25 ఎకరాల విస్తీర్ణంలో 200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం జరుగుతుందని తెలిపారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ధార్మిక కార్మిక క్షేత్రం రాజన్న సిరిసిల్ల జిల్లాను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లో ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. నేత కార్మికుల కష్టాలు తీర్చేందుకు ప్రజా ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందని అన్నారు. వస్త్ర పరిశ్రమలో 352 కోట్ల రూపాయల బకాయిలను రేవంత్ సర్కార్ చెల్లించిందని అన్నారు.చేనేత కార్మికులకు పని కల్పించాలనే లక్ష్యంతో 270 కోట్ల రూపాయల విలువ గల బట్ట ఉత్పత్తి ఆర్డర్లను ప్రభుత్వం అందించిందని వెల్లడించారు.కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, బతుకమ్మ చీరల ఉత్పత్తి బకాయిలు దాదాపు 350 కోట్ల రూపాయలను ప్రజా ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలోని మహిళలకు 2 నాణ్యమైన చీరలు అందించాలని నిర్ణయించి, ఆ చీరల ఉత్పత్తి ఆర్డర్ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కు కేటాయించామని అన్నారు. వేములవాడ లో 50 కోట్ల రూపాయల ఖర్చు చేసి నూలు డిపో ఏర్పాటు చేశామని అన్నారు. నేతన్న పొదుపు, నేతన్న బీమా, నేతన్నలకు లక్ష రూపాయల రుణ మాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్ మాట్లాడుతూ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికులకు చేతినిండా పని కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ శాఖల ఆర్డర్లను ఇప్పిస్తుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కింద ఉత్పత్తి చేసే ఆర్డర్లతో ఒక్కో కార్మికుడికి నెలకు 20 వేల నుంచి 25 వేల వరకు ఆదాయం వస్తుందని వివరించారు. ఆర్డర్లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, నేతన్న పొదుపు (త్రిఫ్ట్) పథకం క్రింద జిల్లాకు చెందిన 4963 మంది వస్త్ర పరిశ్రమ కార్మికులకు 24 కోట్ల 80 లక్షల రూపాయలను, నేతన్న బీమా ఉండి మరణించిన 12 చేనేత కార్మికుల కుటుంబాలకు 5 లక్షల రూపాయల చొప్పున పరిహారం చెక్కులు పంపిణీ చేస్తున్నామని అన్నారు.చేనేత సహకార సంఘాలకు క్యాష్ క్రెడిట్ కింద రుణాలు రెన్యువల్ చేస్తున్నామని అన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మహేష్ బి గీతే, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, చేనేత జౌళి శాఖ జేడీ ఎన్వీ రావు, ఏడీ రాఘవరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, నేత కార్మికులు, ఆసాములు ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల నుంచే జర్నలిస్టుల పోరుయాత్ర

**మొదటి పేజీ తరువాయి......** రాష్ట్రంలో మెజారిటీ జర్నలిస్టుల జీవన స్థితిగతులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా మండలస్థాయి విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్ల జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభు త్వం కూడా అదే బాటలో నడుస్తుందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మ రించాయని ఆయన విమర్శించారు. చెట్టు పేరు చెప్పి కాయలమ్ముకున్నట్టు జర్నలిస్టుల పేరు చెప్పి అధికార పదవులు పొంది పాలకులకు ఊడిగం చేస్తూ జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని దుయ్యబట్టారు.ఆ సంఘాల పట్ల జర్నలిస్టులు పూర్తి విశ్వాసం కోల్పోతున్నారని అన్నారు. గత ప్రభుత్వం గానీ,ఈ ప్రభుత్వం గానీ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా కోర్టు కేసుల సాకుతో అన్యాయం చేశాయని అన్నారు. చాలా ఏళ్లుగా చిన్న పత్రికలను ప్రభుత్వం గుర్తించకుండా అణచివేస్తున్నదని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. అర్హత ఉన్న చిన్న, మధ్య తరహా పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా కొత్త అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇతర సంఘాల నుంచి జర్నలిస్టులు పెద్ద ఎత్తున టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతున్నారని చెప్పారు. రాబోయే రెండు మూడు మాసాల్లో అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తామని తెలిపారు. జగిత్యాల జిల్లాలో టీయూడబ్ల్యూజే- ఐజేయు సంఘాల నుంచి చాలా మంది జర్నలిస్టులు ఫెడరేషన్ లో చేరడం ద్వారా సంఘం మరింత బలపడిందని అన్నారు. ఫెడరేషన్ లో చేరిన ఐజేయూ నేషనల్ కౌన్సిల్ మెంబర్ మహ్మద్ ఇమ్రాన్, నాయకులు కోటగిరి దశరథం, గుండేటి రాజు తదితరులను ఆయన యూనియన్ లోకి ఆహ్వానించారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్ డబ్ల్యూజే) కార్యదర్శి పులిపలుపుల ఆనందం, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుడితాడు బాపురావు తదితరులు మాట్లాడుతూ, జగిత్యాల జిల్లాలో ఫెడరేషన్ ను మరింత బలోపేతం చేయాలని కోరారు. టీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ,జర్నలిస్టులకు అండగా ఉంటుందని అన్నారు. విలేకరులు పాలకుల ముందు తలవంచకుండా స్వతంత్రంగా వ్యవహరించాలని అన్నారు. జిల్లా అధ్యక్షుడు ద్యావర సంజీవ రాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ సభ్యుడు జైపాల్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎన్నం కిషన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మేనేని రవీందర్ రావు, ఉపాధ్యక్షులు ఉత్తం మహేష్,

రాగం రమేష్, కాసం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఆర్. శ్రీనివాస్, కార్యనిర్వాహక కార్యదర్శి ఆముదం లింగారెడ్డి, సహాయ కార్యదర్శి కాంతారావు, కోశాధికారి మేనేని శ్రీనివాస రావు, కార్యవర్గ సభ్యులు నగేష్, కొప్పుల శ్రీధర్, ముల్కల రాజేశం, భూమి వేణు మాధవ్, సీహెచ్ రోజా, దూడ జీవన్, బి.లావణ్య, ఎండి ఆజం, దూడం శ్రీశైలం, ప్రవీణ్, మోహన్ రావు, వంగల రమేష్, గుగ్గిల సత్యనారాయణ, బాస మహేష్, శ్రావణ్, శ్రీనివాస్, భోగ సాగర్, మాణిక్యం గంగాధర్, దాదాపు వందమంది జర్నలిస్టులు పాల్గొన్నారు.

**జిల్లా అధ్యక్షుడిగా మహమ్మద్ ఇమ్రాన్..**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా మహమ్మద్ ఇమ్రాన్(ఆంధ్రప్రభ జిల్లా బ్యూరో) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇప్పటి వరకు అధ్యక్షుడిగా ఉన్న ద్యావర సంజీవ రాజు అధ్యక్ష పదవికి స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. ఆయన స్థానంలో ఇమ్రాన్ ను జనరల్ బాడీ సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. అదేవిధంగా ద్యావర సంజీవరాజును (సూర్య జిల్లా రిపోర్టర్) రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నుకున్నారు. వీరితో పాటు జిల్లా ఉపాధ్యక్షుడుగా కోటగిరి దశరథం (మన తెలంగాణ మెట్పల్లి ఆర్సీ ఇన్చార్జ్), సంయుక్త కార్యదర్శిగా మహమ్మద్ ముబీన్, సాంస్కృతిక కార్యదర్శిగా గుండేటి రాజు(సీనియర్ జర్నలిస్టు),అక్కినపెల్లి వేణుగోపాల్ ఇ సి మెంబెర్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# నానో యూరియా వాడకం రైతుకు లాభదాయకం

**-కోరుట్ల డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు దండ రమేష్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (26) :** నానో యూరియా వాడకం రైతుకు లాభదాయకమనీ జగిత్యాల జిల్లా కోరుట్ల డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు దండ రమేష్ అన్నారు.మంగళవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో క్షేత్రస్థాయిలో నానో యూరియా వినియోగం పట్ల వ్యవసాయశాఖ అధ్వర్యం లో అవగాహన కల్పించారు.ఈ రోజుల్లో ఖరీదైన ఎరువులు, అధిక ఉత్పత్తి ఖర్చులు రైతులను ఆర్థికంగా ఒత్తిడికి గురిచేస్తున్నాయి.ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఇఫ్కో ద్వారా తీసుకొచ్చిన నానో యూరియా రైతులకు ఒక కొత్త ఆశాకిరణంగా నిలుస్తోందన్నారు.

**నానో యూరియా అంటే ఏమిటి?**

నానో యూరియా అనేది పరంపరాగత గ్రాన్యూలర్ యూరియాకు ప్రత్యామ్నాయంగా అభివృద్ధి చేసిన ద్రవ రూపంలోని ఎరువు. దీనిలో నత్రజని అణువులను నానో స్థాయిలో తయారు చేసి, ద్రవంగా ఉంచుతారు. దీని కారణంగా పంటలు వాటిని త్వరగా మరియు సమర్థంగా గ్రహించగలవు. సాధారణ యూరియా కంటే ఎక్కువ ప్రభావం -500 మిల్లీ లీటర్ల నానో యూరియా బాటిల్, 45 కిలోల గ్రాన్యూలర్ యూరియాకు సమానంగా పనిచేస్తుంది.మట్టిలో నత్రజని నష్టం తగ్గుతుంది-ఇది సాధారణ యూరియా లాగా నేల ద్వారా వృథా కాకుండా, మొక్కపైభాగనా పిచికారీ చేయడం వల్ల నేరుగా ఆకుల ద్వారా పంట గ్రహిస్తుంది.పర్యావరణానికి హానికరం కాదు -నానో టెక్నాలజీ కారణంగా ఇది మట్టి, నీటి నాణ్యతను చెడగొట్టదు.ముడి ఖర్చులు తగ్గిస్తుంది-రైతులకు మితమైన ఖర్చుతో ఎక్కువ లాభం పొందే అవకాశం ఉంది.నానో యూరియా తో పాటు ఇతర పురుగు మందులు కూడా కలిపి వాడటం వల్ల రైతులు పెట్టుబడి కూడా తగ్గుతుంది.పంటలకు రెండు సార్లు స్ప్రే చేయాలి మొదటి దశలో: 30-35 రోజులకు,రెండవ దశలో: 50-55 రోజుల వాడలని వివరీంచారు.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్, సహకారసంఘం చైర్మన్ బద్దం గోపి,ఎఇఓలు వినోద్ రావళిక రైతులు సహకరసంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# ఖాతాదారులు పిఎం జనయోజన బీమా పథకంలో చేరాలి

**-ఇబ్రహింపట్నం తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ గోపికృష్ణ**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (26) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు పొదుపు ఖాతా కలిగిన ఖాతాదారు పొడేటి సుదర్శన్ ఇటీవల కాలంలో మృతి చెందారు ఖత నామిని అయినా భార్య పోడేటి అనూషకు రుపాయలు 2 లక్షల పరిహారం చెక్కును మంగళవారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ శాఖ మేనేజర్ గోపికృష్ణ లబ్ధిదారుకు అందించారు.ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 9 మంది మరణించగా వారి కుటుంబ సభ్యులైన నామినీలకు. ప్రధానమంత్రి జనయోజన బీమా పథకం కింద ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయల విలువ గల చెక్కుల ను అందజేశామని,బ్యాంకు ఖాతాదారు లందరూ విధిగా ప్రధానమంత్రి



జనయోజన బీమా పథకంలో చేరాలని, ఖాతాదారులం దరినీ మేనేజర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం శంకర్,సిసి సురేఖ,వివోఏలు మహాదేవ్, త్రివేణి,మాధవి,మహిళా సంఘ సభ్యులు బ్యాంకు ఖాతాదారులు పాల్గొన్నారు.

# వైభవంగా హరితాళిక గౌరీ వ్రతం...తదియ నోములు

**-కన్యలు నోమితే కోరుకున్న భర్తలు**
**ముత్తయిదువలు నోమితే సకలసౌభాగ్యాలు**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఆగస్ట్ 26 :** భాద్రపద శుద్ధ తదియ పురస్క రించుకొనిహరితాళిక గౌరీవ్రతం, తదియ నోములు మంగళవారం మహిళలు అత్యంత భక్తి శ్రద్ధల తో జరుపుకొన్నారు. గృహాల్లో ప్రత్యేకంగా అలంకరించినమండ పాల్లోశివ పార్వతులప్రతిమలను ఏర్పాటుచేసి ప్రత్యేక వ్రతపూజలు గావించి,పదహారు కుడుములతోపాటు పలు రకాల పిండివం టలు నైవేద్యముగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.ఈ వ్రత పూజను కన్యలు చేయడం వల్లమంచి భర్తలభిస్తాడని,ముత్త యిదువలునోచిన సౌభాగ్యంతో పాటు అష్టైశ్వర్యాలు పొందుతారని పురాణ గాథ,ఈ వ్రతాన్ని రాష్ట్రం తోపాటు వివిధ మండ లాల్లో హిందూ మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకొని వాయినాలు ఇచ్చి పుచ్చు కున్నారు.

**హరితాళిక వ్రతం విశిష్టత**

కైలాసశిఖరమందు పార్వతి పరమ శివుడితో,తక్కువ శ్రమతో ధర్మాచరణతో ఎవరు నిను భక్తి శ్రద్ధలతో కొలుస్తారో వారికి ఎలా ప్రసన్నుడవు కాగలవో తెలుపు మని, జగత్రభువైన మీరు నాకు ఎలాంటి తపోవ్రత మాచరించుటచే లభించారో తెలుపగలరని కోరగా, ప్రసన్నవదనంతో పరమ శివుడుదేవీ! వ్రతాల్లోకి చాలా ఉత్తమమైంది,అత్యంత రహస్య మైన వ్రతంఒకటుంది, అట్టివ్రతం ఆచరించిన వారికి నేను వశమౌ తానని,ఈ వ్రతం భాద్రపద శు ద్ధ తదియనాడు ఆచరించినవారు సర్వపాప విముక్తులవుతారని సెల విచ్చారట,ఈ మహావ్రతాన్ని ఆచరిం చాడానికి భూలోకమున వివిధ పక్షులతో, విచిత్రమృగాల తో మంచుచేత కప్పబడి బహు సుందరమైన హిమవత్ప ర్వతం కలదు.హిమవం తుడు ఆ ప్రాంతానికి ప్రభువు.నీవు ఆయన కూతురువు.చిన్నతనం నుండే శివభక్తురాలవు. యుక్త వయసువస్తున్ననీకు వరుడు ఎవరు అవుతారోనని హిమ వంతుడు ఆలోచించగా, త్రిలోక సంచారి నారదముని ఒకనాడు మీ తడ్రి వద్దకు రాగా, మీ తండ్రి నిన్నుచూపి,ఈకన్యకు తగిన వరుడు ఎవరనిఅడుగగా వెంటనే నారదుడు ఓ గిరిరాజా!నీ కన్యారత్న మునకు యోగ్యమై నవాడు విష్ణువు. అతడుపంపితే నే నీవద్దకు వచ్చానని తెలుపగా హిమవంతుడు సంతోషిం చడంతో పాటుతమకు సమ్మతమేనని నారదుడికితెలిపారు. విషయం తెలిసిన నీవు మందిరంలోకి వెళ్లి దుఃఖిస్తుండగా ఈ పెండ్లికి నీవు సుముఖంగాలేవని తెలుసు కొన్న నీ ప్రియసఖి,నీ త్రండికి జాడ తెలియని అడవిలోకి మన మిద్దరంకొంత కాలంపారిపోదామ ని చెప్పడంతో ఆమె అనుమతి తో ఇద్దరూ వనముకు వెళ్లడంతో కుమార్తె కనిపిం చుట లేదని దుఃఖంతో మూర్ఛిల్లాడు. నీవు పరమశివుని కోసంఘోరతపస్సు చేశావు. అడవిలో దొరికిన ఫలాలతో, పుష్పాలతో,పత్రాలతో అనేక విధాల పూజిం చావు.నీభక్తికి మెచ్చి సైకత లింగాన్ని స్థాపించి పూజిస్తున్న నీకు భాద్రపద శుద్ధ తదియనాడు నేనునీకు ప్రసన్నుడ నైనానంటూ శివుడు, పార్వతికి తెలిజే శాడు.చెలికత్తెచేహరింప బడి నావు కనుక ఈ వ్రతాన్ని "హరితా ళిక వ్రతం" అంటారని,ఈ రోజు శివరాత్రి వలె ఉపవాస జాగరణతో ఎవరైనా పరమ శివుని సైకత లింగాన్ని పత్రపుష్పాల తోపూజిస్తారో సకల సౌభాగ్యాలు, సంపత్తులు కలుగుతాయని పరమేశ్వ రుడు పార్వతికి తెలిపారు.16 ఉత్తరేణి ఆకులతో,16 వరుసల దారాన్ని 16 గ్రంథులు ముళ్లు వేసి తోరానికి గ్రంథిపూజచేసి భక్తి శ్రద్ధలతో ఈ వ్రతం నోచుకోవాలి. తెల్లవారి వినాయక చవితిరోజు దంపతు లకుభోజన,వస్త్ర, దక్షిణతాంబూ లాలతో పార్వతీ పరమేశ్వరులు గాభావించిపూజించాలి. ముత్త యిదువలు చవితి తెల్లవారు ఝామున మేళతాళాలతో సైకత లింగ రూపంలోని సాంబ శివుని దగ్గర లోని జలాశయంలో నిమజ్జన చేయడం తో ద్వారా ఈ వ్రత సంకల్పం నెరవేరుతుం దని పురాణ ఇతిహాసాలు తెలియజేస్తున్నాయి.

# కల్వకుంట్ల రాజేశ్వరరావు వర్ధంతి

**-నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు**



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి ఆగస్ట్ 26 :** పట్టణంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మరియు మెట్ పల్లి ఖాదీ గ్రామఉద్యోగ్ ప్రతిష్టన్ సంస్థ చైర్మన్ కల్వకుంట్ల రాజేశ్వరరావు వర్ధంతి సందర్భంగా వారికి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన వ్యవసాయ కమిటీ మార్కెట్ చైర్మన్ కూన గోవర్ధన్ అనంతరం వారు మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిషత్ చైర్మన్ గా కొనసాగినప్పుడు మెట్ పల్లి ఇబ్రహీంపట్నం మల్లాపూర్ మండలంలో చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేసినారు మెట్‌పల్లి నియోజకవర్గం లో ప్రతి గ్రామంలో సిసి రోడ్లు మినీ వాటర్ ట్యాంకులు డ్రైనేజీలు స్కూల్ బిల్డింగులు వారు పతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమం చేసినారు వారు ఈ ప్రాంతానికి చేసిన సేవలు మరువలేరు అన్నారు.అనంతరం సివిల్ హాస్పిటలో రోగులకు పండ్లు మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో మెట్ పల్లి వ్యవసాయ కమిటీ డైరెక్టర్ మనల లింగా రెడ్డి మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా ,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్,ఎండి జాఫర్,తోగిటి నాగరాజు, బైండ్ల శ్రీకాంత్,రెండ్ల వెంకటేష్,ఎట్టేం మల్లేశ్,ముద్దం ప్రశాంత్,కోరే రాజ్ కుమార్, శ్రీలోక్ మజ్జు,సమీర్ సర్కార్,జగదీష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీ




**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (26) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని వర్షకోండ గ్రామంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాల లో మెట్ పల్లి లయన్స్ క్లబ్ అధ్వర్యం లో మంగళవారం పర్యావరణ హితం కొరకు మట్టి వినాయకులనే పూజించాలి అనే ఉద్దేశ్యం తో 100 మట్టి వినాయకులను విద్యార్థులకు పంపిణి చేశారు.ఈకార్యక్రమంలో తహసీల్దార్ వర ప్రసాద్ ,మాజి ఎంపీటీసీ పోనుకంటి వెంకట్ ,లయన్స్ క్లబ్ మెట్ పల్లి అధ్యకులు వెళ్ముల శ్రీనివాస్ రావు,మాజీ ప్రెసిడెంట్ ఇల్లేందుల శ్రీనివాస్ , జనరల్ సెక్రటరీ మర్రి భాస్కర్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ విజయ భాస్కర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షకోండలో విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (26) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని వర్షకోండ గ్రామంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాల లో మంగళవారం మహిళా మండల విఓఎస్ లు ప్రహ్లాద లక్ష్మి , ఎస్ కె అప్సర, ఎస్ కె రుక్సానా లు విధ్యర్ధులకు మధ్యాహ్నం భోజన సమయం లో భోజనం చేయడానికి రుపాయలు 10 వేల విలువ గల ప్లెట్ల ను 100 ను విద్యార్థులకు పంపిణి చేశారు.ఈకార్యక్రమంలో తహసీల్దార్ వర ప్రసాద్ ,మాజి ఎంపీటీసీ పోనుకంటి వెంకట్ ,లయన్స్ క్లబ్ మెట్ పల్లి అధ్యకులు వెళ్ముల శ్రీనివాస్ రావు , మాజీ ప్రెసిడెంట్ ఇల్లేందుల శ్రీనివాస్ , జనరల్ సెక్రటరీ మర్రి భాస్కర్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ విజయ భాస్కర్ ,సిసీ రాజశ్రీ ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల సాధనకై కలిసికట్టుగా పోరాటం చేద్దాం

**-అక్రిడిటేషన్ కార్డుల పొడగింపు ప్రక్రియకు ముగింపు పలకాలి**
**-నూతన అక్రిడిటేషన్ కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలి**
**-అక్రిడిటేషన్ కార్డులను వెంటనే మంజూరు చేయాలి**
**-జిల్లా కార్యవర్గ సమావేశంలో అధ్యక్షులు లాయక్ పాషా**




**చురకలు విలేఖరి,సిరిసిల్ల, ఆగస్టు, 26 :** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టీయూడబ్ల్యూజే హెచ్ 143, ఎలక్ట్రానిక్ మీడియా టెంజు రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యవర్గ సమావేశం గంభీరావుపేట మండలం నర్మాల లో మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని జర్నలిస్టుల హక్కుల సాధింపు కోసం, సంక్షేమం సాధన, సమస్యల పరిష్కారం కోసం జర్నలిస్టు సమాజం కలిసికట్టుగా కృషి చేద్దామన్నారు. ప్రభుత్వం తరపున రావలసిన హెల్త్ కార్డులు ఇంతవరకు రాకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం స్పందించి జర్నలిస్టులకు వెంటనే హెల్త్ కార్డులను మంజూరు చేయాలన్నారు. అక్రిడిటేషన్ కార్డుల పొడగింపు విధానానికి స్వస్తి పలికి కొత్త కమిటీలను ఏర్పాటు చేసి నూతన కార్డులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వం నివేశన స్థలాలను కేటాయించాలని డిమాండ్ చేశారు.ఇటీవల కాలంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను జిల్లా కమిటీ తీవ్రంగా పరిగణించింది. జర్నలిస్టుల భద్రత కోసం ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలను తీసుకురావాలని కోరారు. మండలాల వారీగా టీయూడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ ను బలోపేతం కోసం ప్రతి సభ్యుడు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు సామల గట్టు, మహమ్మద్ అజీమ్, ఉపాధ్యక్షులు రేగుల రాంప్రసాద్, పరశు రాం ,అనిల్ కుమార్, కోశాధికారులు అందే దేవేందర్, సయ్యద్ ఖలీమ్, కార్యదర్శులు షేక్ రియాజ్, బాలరాజు, మోహన్, సలావుద్దీన్, శేఖర్ రెడ్డి, పంజా సంపత్ కుమార్, బాబు, అరిగె రమేష్ లతోపాటు కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.

# బహరేన్ జైలు నుంచి ఐదుగురిని విడిపించండి

**-సీఎం ప్రవాసీ ప్రజావాణిని ఆశ్రయించిన నలుగురి తల్లులు, ఒకరి చెల్లెలు ముగ్గురు నిజామాబాద్, ఒకరు జగిత్యాల, మరొకరు రాజన్న సిరిసిల్ల జిల్లా వాసులు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 26 :** బహరేన్ లో రెండేళ్ళ జైలుశిక్ష విధించబడిన ఐదుగురు తెలంగాణ కార్మికుల కుటుంబ సభ్యుల లో నలుగురి తల్లులు,ఒకరి చెల్లెలు సహాయం కోసం మంగళవారం హైదరాబాద్ లోని సీఎం ప్రవాసీ ప్రజావాణిని ఆశ్రయించారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి సూచన మేరకు వారు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పేరిట అందరు కల్సి ఒక ఉమ్మడి వినతిపత్రం ఇచ్చారు.తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వయిజరీ కమిటీ ఛైర్మన్, అంబాసిడర్ డా. బిఎం వినోద్ కుమార్, వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డిలు గల్ఫ్ కుటుంబాలను సీఎం ప్రజావాణి నోడల్ అధికారి దివ్యా దేవరాజన్ వద్దకు తీసికెళ్లి సమస్య తీవ్రతను వివరించారు.వారి గోడు విన్న వెంటనే ఆమె సీఎంఓ లో కీలక అధికారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రెటరీ వి. శేషాద్రి దృష్టికి ఈ సమస్యను తీసికెళ్లారు. గల్ఫ్ కుటుంబాల వెంట బొజ్జ అమరేందర్ రెడ్డి, బషీర్ అహ్మద్, మోత్కూరి నవీన్ గౌడ్, కొండ శ్రీనివాస్ తదితరులున్నారు.గడువు తీరిన ఆహార ఉత్పత్తుల తేదీలను ఫోర్జరీ చేసి మార్చడం,నిల్వ,మార్కెటింగ్, అమ్మకం చేసిన ఆహార భద్రతా కేసులో... ముగ్గురికి మూడేళ్లు, 19 మందికి రెండేళ్ల జైలుశిక్ష విధించిన సంఘటన ఇటీవల బహరేన్ లో జరిగింది.వీరిలో నిజామాబాద్ జిల్లాకు చెందిన నకిడి లింబాద్రి (డిచపల్లి),కర్రోల్ల లక్ష్మి నర్సింహ (మల్లారం),తిమ్మజడ సంతోష్ (తిర్మన్ పల్లి), జగిత్యాల జిల్లాకు చెందిన గోవింద్ రాకేష్ (రత్నాపూర్), రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన బంటు బాబు (కొండాపూర్) అనే ఐదుగురు యువకులు ఉన్నారు.గోదాములో ఆహార ఉత్పత్తులపై లేబుళ్లు తొలగించి, కొత్త తేదీలతో స్టిక్కర్లు అతికించడానికి కంపెనీ యాజమాన్యం కార్మికులను ఉపయోగించి వారి జీవితాలను అంధకారంలోకి నెట్టివేసిందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యం చెప్పినట్లు డ్యూటీ చేయడం, చేసేపని మంచో... చెడో అవగాహన లేకపోవడం ప్రవాసీ కార్మికుల పాలిట శాపమైందని వారు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకుని బహరేన్ లోని ఇండియన్ ఎంబసీ ద్వారా జైల్లో ఉన్న కార్మికులకు న్యాయ సహాయం (లీగల్ ఎయిడ్) అందించాలని కోరారు. బహరేన్ లోని తెలంగాణ సామాజిక సేవకులు కోటగిరి నవీన్ ఇండియన్ ఎంబసీ ద్వారా సహాయం చేయడానికి ముందుకు వచ్చారని వారు తెలిపారు. యజమాని ఒత్తిడి వలన అమాయకులైన కార్మికులు విధులు నిర్వర్తించిన విషయాన్ని గమనించాలని, ప్రత్యేక కేసుగా పరిగణించి వారికి క్షమాభిక్ష లభించేలా చూడాలని బాధితుల కుటుంబ సభ్యులు నకిడి గంగామణి (డిచపల్లి), కర్రోల్ల సరస్వతి (మల్లారం), తిమ్మజడ నర్సవ్వ (తిర్మన్ పల్లి), గోవింద్ విజయ (రత్నాపూర్), బట్టు స్నేహ (కొండాపూర్) లు కోరుతున్నారు.

## మంత్రిని కలిసిన స్వర్ణకార సంఘ నేతలు



**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 26 :** ధర్మపురి మండల స్వర్ణకార సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సింహరాజుప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం స్వర్ణకార సంఘం సభ్యులు తెలంగాణ రాష్ట్ర ఎస్సి,ఎస్టీ,మైనార్టీ,వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్‌ను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను కమిటీ సభ్యులు శాలువా కప్పి సన్మానించారు.అదేవిధంగానూతన కార్యవర్గానికి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోఉప్పుల రాకేష్కట్ట శ్రీహరి రంగు అశోక్ తదితరులున్నారు.

## నిరుపేదలకు అండగా సీఎం సహాయనిధి



**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 26 :** సీఎం సహాయనిధి నిరుపేదలకు అండగా నిలుస్తుందని 44వ వార్డు కాంగ్రెస్ నాయకులు కాలేరు నాగేంద్ర అన్నారు. మంగళవారం వార్డుకు చెందిన బానుక అపర్ణ కు సీఎం సహాయనిధి నుండి మంజూరైన రూ. 50 వేల చెక్కును మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి ఆదేశాల మేరకు లబ్ధిదారురాలికి అందించారు. చెక్కు మంజూరుకు కృషి చేసిన మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డికి లబ్ధిదారురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



**చురకలు విలేకరి,బీర్పూర్, ఆగస్టు 26 :** సారంగాపూర్ మండలంలోని రేచపల్లి గ్రామానికి చెందిన పలువురు విద్యార్థులు ఎసిఎఫ్ అండర్ 15 రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. గ్రామానికి చెందిన బి.విఖిల్, విఘ్నేష్, పి.కార్తీక్లు ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల ప్రధానోపాధ్యాయులు బోగ మదుసూధన్, పి.మొగిలి రాము, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఎమ్మెల్యే పరామర్శ



**చురకలు విలేకరి, బీర్పూర్, ఆగస్టు 26 :** బీర్పూర్ మండలంలోని కొల్వాయి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి రంగు లక్ష్మణ్ తండ్రి దుబ్బయ్య మృతి చెందగా వారి కుటుంబాన్ని మంగళవారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మండల నాయకులు తదితరులున్నారు.

## ఘనంగా మదర్ థెరిస్సా జయంతి




**చురకలు విలేకరి,మెట్‌పల్లి, ఆగస్టు 26 :** మెట్‌పల్లి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం లయన్స్ క్లబ్ కుట్టు మిషన్ కేంద్రం వద్ద మదర్ థెరిస్సా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వెల్ముల శ్రీనివాస్ రావు కేకు కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జైపాల్రెడ్డి,కోశాధికారి చంద్రశేఖర్, ఇల్లెందుల శ్రీనివాస్, కోట విజయ్కుమార్, గంగాధర్, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పరామర్శ



**చురకలు విలేకరి, బీర్పూర్, ఆగస్టు 26 :** బీర్పూర్ మండలంలోని తుంగూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ముక్క శంకర్కు ఇటీవలే గుండె శస్త్రచికిత్స జరుగగా ఆయనను మంగళవారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు తిరుపతికి కాలి శస్త్రచికిత్స జరుగగా ఆయనను పరామర్శించారు. మాజీ మంత్రి వెంట మండల నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# మట్టి విగ్రహాలనే పూజించండి : జి.యంలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 26 :** మట్టి వినాయక విగ్రహాలను పూజిస్తూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు.మంగళవారం జి.యం. కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై ఉద్యోగులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీఠ వేస్తూనే, పరిసర గ్రామాల ప్రజల కోసం కూడా ఎన్నో సామాజిక,పర్యావరణహిత కార్యక్రమాలు చేపడుతుందన్నారు. దానిలో భాగంగానే గత కొద్ది సంవత్సరాలుగా ఉద్యోగులకు, పరిసర గ్రామాల ప్రజలకు వినాయక చవితి పండగను పురస్కరించుకుని ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తుందన్నారు. సింగరేణి సంస్థ, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, రామగుండం ప్రాంతీయ కార్యాలయం వారి సహకారంతో మట్టి విగ్రహాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అందరూ కూడా మట్టితో తయారైన వినాయక విగ్రహాలనే పూజిస్తూ భక్తి శ్రద్ధలతో వినాయక నవరాత్రులను ఘనంగా జరుపుకోవాలన్నారు. అందరికీ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా బుధవారం ఉదయం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం ఆవరణలో సెంటినరీ కాలనీ వాసులకు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి , అధికారుల సంఘం అధ్యక్షులు సి. హెచ్.వెంకటరమణ, ఏరియా ఇంజనీర్లు వై.వి.శేఖర్ బాబు, కె.యాదయ్య, ఎస్వోటుజియం లు యం.రామ్మోహన్, బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.జనార్ధన్, పర్యవరణ అధికారి కిషన్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం తోపాటు ఇతర విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# విద్యార్థులపై తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలి

**-గోదావరిఖని ఏసిపి మడత రమేష్**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 26 :** విద్యార్థులపై తప్పకుండా తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ సూచించారు.రామగిరి మండలం బేగంపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఏసిపి రీడింగ్ చైర్స్ రైటింగ్ ప్యాడ్స్ పంపిణీ చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభావంతమైన ఉపాధ్యాయులు ఉంటారని మరోవైపు తల్లిదండ్రులు సైతం తమ పిల్లలపై పర్యవేక్షణ కలిగి ఉండాలని సూచించారు.విద్యార్థులు మొబైల్ ఫోన్ తో పాటుగా ఫేస్ బుక్ వాట్సాప్ ఇన్స్టాగ్రామ్ షేర్ చాట్ తదితర సోషల్ మీడియా ఫ్లాట్ ఫామ్ లకు దూరంగా ఉండాలని అంతేకాకుండా ఏపీకే ఫైల్స్ లింక్స్ ఓటిపిల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.క్రమశిక్షణతో నేర్చుకున్న విద్య ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తుందని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గర్వించదగిన వారందరూ అతి సామాన్యమైన కుటుంబం నుండి



కష్టపడి చదువుకున్న వారేనని ఏసిపి మడత రమేష్ గుర్తు చేశారు. ప్రధానోపాధ్యాయుడు రామ్ కిషన్ ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కల్వల ప్రాజెక్టు పునర్నిర్మాణం చేయాలి



**చురకలు విలేఖరి వీణవంక ఆగస్టు 26 :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మంగళవారం బీజేపీ మండలం అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో కల్వల ప్రాజెక్టు పునర్నిర్మాణం కోసం తాహా తహశీల్దార్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..గత నాలుగు,సంవత్సరాల నుంచి గండిపడి నిర్మాణం చేయని పరిస్థితుల్లో గత ప్రభుత్వం ఈ ప్రభుత్వం పట్టించుకోని ఎడల స్థానిక ఎమ్మెల్యే దానిపైన ఎలాంటి స్పందన లేదు సొంత మండలం ఆయన గ్రామ పరివాహన ప్రాంత రైతులకు సాగునీరు అందించే ప్రాజెక్టుపై ఎలాంటి చొరవ చూపక పోవడం ఆయనకు మండలం మీద ఉన్న ప్రేమకు నిదర్శనం గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం 20 సంవత్సరాల క్రితం అధికారంలో ఉన్నప్పుడు గండి పడ్డప్పుడు ఈ ప్రాంత ప్రజలు కాంగ్రెస్కు ఓట్లు వేయలేదని ఆ ప్రాజెక్టు నిర్మా ణానికి ఆ ప్రభుత్వం ఎలాంటి చొరవ చూపలేదు గతం లాగానే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అదే ధోరణితో వ్యవహరిస్తున్నది. బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్య మాలు చేస్తామని హెచ్చరించడం జరి గింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సిహెచ్ నరసింహ రాజు, రామిడి ఆదిరెడ్డి,గొడుగు వినోద్, రవీందర్, లింగారెడ్డి,కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి, మారుమూల కొమురయ్య,ఎల్లా గౌడ్, రాజు, హరీష్,బూతు అధ్యక్షులు, అశోక్, సంతోష్,యాదగిరి ఉన్నారు.

# మట్టి గణపతుల పంపిణీ



**-కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ**

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ ఆగస్టు 26 :** తిమ్మాపూర్ మండలం కేంద్రంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు మట్టి గణపతి లను పంపిణీ చేశారు. పంపిణీ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేష్ ప్రారంభించారు. గణపతి విగ్రహాలతోలతోపాటు పూజా సామాగ్రిని అందజేశారు. ఇంటి వద్ద నిమజ్జనం చేసుకొని నీళ్లు పోస్తే వారం తర్వాత కృష్ణ తులసి, రామ తులసి మొక్కలు వస్తాయని దేవేందర్ రెడ్డి చెప్పారు. పర్యావరణాన్ని కాపాడుకునేందుకు గ్రామస్తులకు అవగాహన కాలిగాలని ఉద్దేశంతో పాటు భక్తి పెంపొందించాలని ఉద్దేశంతో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్, మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్ కుమార్ స్ఫూర్తితో పంపిణీ చేసినట్లు దేవేందర్ రెడ్డి తెలిపారు. భక్తులు పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేష్, నాయకులు పాశం అశోక్ రెడ్డి, మాతంగి లక్ష్మణ్, నాయిని వెంకటరెడ్డి, వేల్పుల మల్లయ్య, గడ్డి రమేష్, కరివేద జనార్దన్ రెడ్డి, పోతరాజు దేవేందర్, ఎడ్ల అంజిరెడ్డి, కొంద్రరాజు, గాజసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ పరివార్ ఆధ్వర్యంలో గిఫ్ట్ ఏ స్మైల్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 26 :** అమ్మ పరివార ఆధ్వర్యంలో గిఫ్ట్ ఏ స్మైల్ కింద బీద కుటుంబానికి చేయూతనిచ్చారు.అమ్మ పరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్విరామంగా నిర్వహించే "గిఫ్ట్ ఏ స్మైల్" కార్యక్రమంలో భాగంగా,గోదావరి రమేష్ నగర్‌కు చెందిన కాసిం అనే నిరుపేద ముస్లిం కుటుంబానికి,ఆ యొక్క ధీన గాదను తెలుసుకున్న అమ్మ పరివార్ సంస్థ నిర్వాహకులు నాగరాజు,25కిలోల రైస్ బ్యాగ్, నిత్యావసర సరుకులు అమ్మ పరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ దాత అందె ప్రశాంత్ సహకారంతో అంద జేయడం జరిగింది.ఈ నెల నుంచి ప్రతి నెల ఈ కుటుంబానికి అమ్మ పరివార్ సంస్థ పక్షాన నిత్యవసర సరుకులు అందజేస్తామని అమ్మ పరివార్ సంస్థ నిర్వాహకులు నాగరాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో అమ్మ పరివార్ సంస్థ నిర్వాహకులు మంద నాగరాజు, సభ్యులు, ప్రతినిధులు, అమ్మరాజు, మసూద్, రవి, కరణ్ తదితర సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుల పంపిణీ



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 26 :** రామగుండం కార్పొరేషన్ లోని 8వ కాలనీ భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తాలో కాలనీ భక్తులకు 250 మట్టి వినాయకుని ప్రతిమలను పంపిణీ చేయడం జరిగింది.ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో నీటి కాలుష్యం పెరుగుతుందని కాబట్టి మట్టి వినాయకులని పూజించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని, హిందూ సంస్కృతి ని కాపాడాలని పలువురు వక్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో బీజేపీ సీనియర్ నాయకులు మూకిరి రాజు,ఆకుల శశి కుమార్,కందుల నరహరి,ఆకుల కుమార్ గౌడ్,మారెపెల్లి శ్రీనివాస్,మహిళా నాయకురాలు మీనుగు మనోహర,ఐలవేని అనిల్ కుమార్,గంధం శంకర్,నాగేందర్, శ్రీరాముల వెంకటేశ్వర్లు,అంకం కుమార్,ముత్యాల బాలయ్య,ముదాం సత్తయ్య,సురేష్ లు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుని పూజిద్దాం... పర్యావరణాన్ని రక్షిద్దాం..



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 26 :** మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని రక్షిద్దామని కమాన్ పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి సత్యసాయి సేవా సమితి ఎనిమిదవ కాలనీ కన్వీనర్ నూక రమేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం 8వ కాలనీలో కమాన్ పూర్ లైన్స్ క్లబ్ మరియు సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయకులను భక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు కాలుష్యం పెరిగిపోతుందని ఎక్కువ శాతం మట్టి వినాయకులను వాడాలని అన్నారు. గణేషులకు వేసే రంగులతో పిఓపి తో పక్షులకు మరియు జంతువులకు హాని కలుగుతోందని దీనివల్ల కాలుష్యం పెరిగిపోతుందని వాటిని నిషేధించి ప్రతి ఒక్కరూ మట్టి గణేష్ ప్రతిమలను పెట్టి పూజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్ సదాశయ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతినిధులతో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 26 :** రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో ప్రాతినిధ్య సంఘం అయినటువంటి సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) ప్రతినిధులతో మంగళవారం జి.యం. కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు , అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లతో ప్రాతినిధ్య సంఘం ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో సెంటినరీ కాలనీ క్వార్టర్స్ లో ఉన్న అంతర్గ రోడ్లు మరమ్మతులు చేసి, బి.టి కోటింగ్ వేయించడం,జి.యం కార్యాలయం నందు కార్యక్రమాలు నిర్వహించడం కొరకు షెడ్ నిర్మించడం, సిహెచ్పి చెక్ పోస్ట్ దగ్గరి నుండి సైట్ ఆఫీస్ కు వెళ్ళే దారిలో ఉన్న రోడ్ ను సైడ్ మట్టితో వెడల్పు చేయడం, వి.టి.సి ట్రైనింగ్, స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ తరగతులకు వచ్చేవారికి మరుగుదొడ్లు,మోటర్ సైకిల్ షెడ్ను నిర్మించడం,సెంటినరీ కాలనీ,8వ కాలనీల నుండి అడ్రియాల లాంగ్ వాల్ గనికి వెళ్ళే రోడ్కు ఇరుప్రక్కల రోడ్ పైకి వచ్చిన చెట్లను తొలగించడం, ఓసిపి-1లోని ఎస్ అండ్ డి సెక్షన్కు అంబులెన్స్ రావడానికి మార్గాన్ని ఏర్పాటు చేయడం,డిస్పెన్సరీ పైకప్పు మధ్యలో ఖాళీగా ఉన్న ప్రదేశంలో రేకులు వేయడం,ఫిజియోథెరపీ కొరకు రూమ్ను ఏర్పాటు చేయడం, ఉద్యోగులకు ఏకరూప దుస్తుల పంపిణీ చేసిన నెలలో కుట్టు కూలీ డబ్బులను చెల్లించడం, ఓసిపి-2 షెడ్ వెనుక, ప్రహరి గోడ మధ్యలో పెరిగినటువంటి పిచ్చి మొక్కలను,చెత్త శుభ్రం చేయడం, సెంటినరీ కాలనీ C2 క్వార్టర్స్ నుండి వచ్చే వర్షపు నీరు,డ్రైనేజీ నీరు పోవడానికి ఐఎన్టీయుసి ఆఫీస్ అంబేద్కర్ విగ్రహం ముందు నుండి వెళ్లే కాలువలో కలిపే విధంగా డ్రైనేజీని ఏర్పాటు చేయడం,లాంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జి.యంలు మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా కార్పొరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు గడ్డం తిరుపతి, సాయికృష్ణ,బెల్లం శ్రీనివాస్,ఏరియా ఇంజినీర్లు వై.వి.శేఖరబాబు, కె.యాదయ్య,ఎస్వోటుజియంలు యం.రామ్మోహన్,బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్లు సి.హెచ్.వెంకటరమణ, జె.రాజశేఖర్, కె.జనార్ధన్, విభాగాధిపతులు కె.చంద్రశేఖర్, బి.సుదర్శనం, బి.రాజేంద్రకుమార్, కాశీవిశ్వేశ్వరరావు, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, షబీరుద్దీన్, నాగేశ్వరరావు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

**-ప్రజల మన్ననలు పొందే లాగా జవాబుదారి తనంతో పని చేయాలి: రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 26 :** ప్రజల మన్ననలు పొందే లాగా జవాబుదారి తనంతో ప్రజలు, బాధితులు అందించే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ మంగళవారం బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్కు పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనీతీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని సిపి అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్ సిబ్బందితో మాట్లాడి సిటిజన్ ఫీడ్ బ్యాక్ ఏవిదంగా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. తనిఖీ లలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండిరగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు, అనుమానితులు, కేడీ, డిసిలు, మిస్సింగ్, ఆస్తి నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది అని సీపీ పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్ , బసంత్ నగర్ ఎస్.ఐ స్వామి పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా సమానత్వ దినోత్సవం

**-మహిళకు గౌరవం ఇచ్చే సమాజమే నిజమైన అభివృద్ధి సాధిస్తుంది -లయన్ డా.శరణ్య యాదవ్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 26 :** రామగిరి మండలంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో మహిళా సమానత్వ దినోత్సవం నిర్వహించడం జరిగింది అందులో భాగంగా క్లబ్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శరణ్య యాదవ్ ను సన్మానించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ ఈరోజు చాలా ప్రత్యేకమైన సందర్భం అలాగే మహిళ అంటే కేవలం ఒక గృహిణి కాదు-ఒక తల్లి,ఒక సోదరి, ఒక ఉపాధ్యాయురాలు,డాక్టర్,ఒక నాయకురాలుగా,వివిధ హోదాలలో సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అపారమైనది. కానీ చరిత్రలో చాలా కాలం పాటు మహిళలు వివక్షను ఎదుర్కొన్నారు. వారికి విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో పాల్గొనే అవకాశాలు తక్కువగా ఉండేవి. ఈ పరిస్థితిని మార్చడానికి ప్రపంచవ్యాప్తంగా అనేక ఉద్యమాలు జరిగాయి. అందువల్లే నేడు మహిళలు అన్ని రంగాల్లో అద్భుతమైన విజయాలు సాధిస్తున్నారు - శాస్త్రం, క్రీడలు,రాజకీయాలు, సాహిత్యం ప్రతి చోట మహిళల ప్రతిభ వెలుగొందుతోంది కానీ ఇంకా సమాజంలో అసమానత్వం పూర్తిగా తొలగిపోలేదు ప్రతి ఒక్కరు మహిళలకు గౌరవం ఇవ్వాలి,సమాన అవకాశాలు కల్పించాలి. కుటుంబంలోనైనా, కార్యాలయంలోనైనా మహిళలకు సమానత్వం అనేది ఒక హక్కు, ఒక బాధ్యతగా భావించినప్పుడే సమాజం ముందుకు వెళుతుందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ మేకల మారుతి,LCF కోఆర్డినేటర్ మొల్మూరి శ్రీనివాస్,క్లబ్ డైరెక్టర్ లు గంట వెంకటరమణ రెడ్డి, కాటం సత్యం, క్లబ్ సభ్యులు అసం తిరుపతి, రాజయ్య, దొంతుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణకు ఎంతో తోడ్పడుతాయి



**చురకలు విలేఖరి వీణవంక ఆగస్టు 26 :** వీణవంక మండలం ఘన్ముక్ల లో తెలంగాణ ఆదర్శ పాఠశాలతో పాటు మామిడాలపల్లి, హిమ్మత్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో వినాయకచవితి పండుగ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ దృష్టిలో ఉంచుకొని మా పాఠశాలలో మట్టి గణపతి ప్రతిమలను విద్యార్థులు,ఉపాధ్యాయుల కలిసి విగ్రహ తయారీలో పాల్గొని 108 విగ్రహాలు తయారుచేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శోభారాణి,ప్రిన్సిపల్ మొయిజ్,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## డిగ్రీ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు



**చురకలు ప్రతినిధి,హనుమకొండ ఆగస్టు 26 :** ఏఐఎస్ఈసీటి సంస్థ సిటీ మహిళా డిగ్రీ కాలేజ్, శివాని డిగ్రీ కాలేజ్లతో కలిసి నైపుణ్య శిక్షణ పై ఎంఓయూ కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యంతో 250 మంది వెనుకబడిన విద్యార్థులకు బీఎఫ్ఎస్ఐ రంగంలో పరిశ్రమ ప్రమాణాల శిక్షణ అందించబడుతుంది. ఫైనాన్షియల్ అకౌంటింగ్, బ్యాంకింగ్, సాఫ్ట్ స్కిల్స్ శిక్షణతో పాటు, శిక్షణ అనంతరం ప్రత్యేక ప్లేస్మెంట్ సహాయం కల్పించబడుతుంది. దీంతో విద్యార్థులకు ఫైనాన్షియల్ ఆపరేషన్స్, కస్టమర్ సర్వీస్ (వాయిస్, నాన్-వాయిస్) రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కలుగనున్నాయి. ఏఐఎస్ఈసీటి గత రెండు దశాబ్దాలుగా గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లో డిజిటల్ లిటరసీ, నైపుణ్యాభివృద్ధి, విద్య, ఉపాధి సృష్టి రంగాలలో పనిచేస్తూ ఇప్పటివరకు 6 లక్షల మందికి పైగా యువత జీవితాలను మార్చింది. సమర్థవంతమైన వ్యవస్థలతో, కార్పొరేట్ భాగస్వామ్యాల ద్వారా తుదిమైలు వరకు నైపుణ్యాలను చేరవేస్తూ, గ్రామీణ స్థాయిలో ఉన్న స్కిల్ గ్యాప్ను తగ్గిస్తోంది. ఈ సందర్భంగా జెన్పాక్ట్ సీనియర్ మేనేజర్ గౌరి మహేంద్ర, ఆమె బృందం, ఏఐఎస్ఈసీటి జోనల్ కోఆర్డినేటర్ విపుల్ శర్మ, శివాని డిగ్రీ కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ వి. సురేష్, అలాగే సిటీ మహిళా డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్. కె. అమర జ్యోతి పాల్గొన్నారు.

## పలువురికి సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ ఆగస్టు 26 :** కమాన్ పూర్ మండలంలో ఇటీవల నూతనంగా ఎన్నుకోబడిన సగర (ఉప్పరి) సంఘం అధ్యక్షులు రేవెల్లి శంకర్ మరియు ఉపాధ్యక్షులు పోతుల ప్రకాష్ లను అలాగే ఇటీవల నూతనంగా ఎన్నుకోబడిన సుభాష్ నగర్ యూత్ అధ్యక్షులు రేవెల్లి శివ మరియు ఉపాధ్యక్షులు ధోని కెనా విజయ్లను భారతీయ జనతా పార్టీ కమాన్ పూర్ మండల నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కొయ్యడ సతీష్,పెద్దపల్లి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు మచ్చ గిరి రాము,మట్ట శంకర్,జంగపల్లి అజయ్ ,ఇరుగురాల పోశం మల్లార అరుణ్ కుమార్, పెద్దపల్లి శ్యాంసుందర్,పంతకాని విశ్వతేజ,పిల్లి చంద్రయ్య, పిడుగు రమేష్,జంగపల్లి శ్రీనివాస్,ఆసం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాల అభివృద్ధి పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**



**చురకలు విలేకరి, రాయికల్, ఆగస్టు 26 :** గిరిజన గ్రామాల అభివృద్ధి పైన ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. మంగళవారం రాయికల్ మండలంలోని జగన్నాథ్ పూర్ గ్రామం నాయకపు గూడెం లో పర్యటించి మౌలిక వసతులు,అభివృద్ధి పనులు సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, డ్రైనేజీలు, పాఠశాల భవనాలు, అంగన్వాడీ సెంటర్లు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, కమ్యూనిటీ హాళ్లు, వాటర్ ట్యాంకులు వంటి సౌకర్యాలను గుర్తించి, అవసరమైన అంచనాలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గిరిజన గ్రామాలలో పర్యటించి వసతులు, మౌలిక సదుపాయాలు, రవాణా, విద్యుత్తు, త్రాగునీటి సౌకర్యం వంటి అంశాలను పర్యవేక్షించినట్లు తెలిపారు.గిరిజన గ్రామం,తండాలలో జరిగే అభివృద్ధి పనుల పురోగతిని జిల్లా కలెక్టర్, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. ఇప్పటికే మంజూరు అయిన పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గిరిజన అభివృద్ధి శాఖ అధికారి రాజ్‌కుమార్, డిపిఓ మదన్ మోహన్, పీఆర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు లక్మన్ రావు,ఎంపీడీవో చిరంజీవి, తహసిల్దార్ ఉదయ్ కుమార్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కల్వకుంట్ల రాజేశ్వరరావుకు ఘన నివాళ్లు



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఆగస్టు 26 :** మెట్ పల్లి పట్టణంలో మంగళవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, మెట్ పల్లి ఖాదీ గ్రామఉద్యోగ్ ప్రతిష్టన్ సంస్థ చైర్మన్ కల్వకుంట్ల రాజేశ్వరరావు వర్ధంతి సందర్భంగా వారికి చిత్రపటానికి వ్యవసాయ కమిటీ మార్కెట్ చైర్మన్ కూన గోవర్ధన్ పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిషత్ చైర్మన్‌గా కొనసాగినప్పుడు మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం,మల్లాపూర్ మండలంలో చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, మెట్ పల్లి నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో సిసి రోడ్లు,మినీ వాటర్ ట్యాంకులు,డ్రైనేజీలు,స్కూల్ బిల్డింగులు, వారు పతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమం చేశారని,వారు ఈ ప్రాంతానికి చేసిన సేవలు మరువలేవని అన్నారు.అనంతరం సివిల్ హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ,అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ కమిటీ డైరెక్టర్ మనల లింగా రెడ్డి, మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా ,రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్,ఎండి జాఫర్,తోగిటి నాగరాజు,బైండ్ల శ్రీకాంత్,రెండ్ల వెంకటేష్,ఎట్టేం మల్లేశ్,ముద్దం ప్రశాంత్,కోరే రాజ్ కుమార్,శ్రీలోక్ మజ్జు,సమీర్ సర్కార్,జగదీష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం బిఆర్ఎస్ ధర్నా



**చురకలు విలేకరి, గొల్లపల్లి, ఆగస్టు 26 :** తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతతో ఇబ్బంది పడు తున్న రైతుల పక్షాన పోరాటం కోసం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు మాజీ మంత్రి వర్యులు కొప్పుల ఈశ్వర్ ఆదేశాలతో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గొల్లపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ వద్ద ధర్నా నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు గోస్కుల జలందర్, మండల కోఆర్డినేటర్ బోయపోతు గంగాధర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధత తో నెలకొన్న యూరియా కొరత పట్ల పాలకులు దృష్టి పెట్టి రాష్ట్రంలోని రైతులందరికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా యూరియా అందజేయాలని లేనియెడల కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతుల తిరుగుబాటు తప్పదని ,రైతుల పక్షాన బిఆర్ఎస్ పోరు బాట పడుతుందని తెలియజేశారు. గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో యూరియా కొరత లేకుండా రైతులు ఇబ్బంది పడకుండా ఉన్నారని, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో యూరియా కొరతతో రైతులు చెప్పులు లైన్ లో పెట్టి యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు ,మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు,మహిళలు యువ రైతులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపాల్‌కు ఘనంగా సన్మానం

**-టి జి పి ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు దార మధు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 26 :** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి పి ఎం శ్రీ తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాల విద్యార్థినిలు ఇటివలే ప్రకటించిన పదవ తరగతి మరియు ఇంటర్ ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించినందుకు ప్రభుత్వం హైదరాబాద్ ప్రజాభవన్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రిన్సిపల్ దర్శనాల పద్మ సర్టిఫికెట్ అవార్డు, 5 లక్షల చెక్కును అందుకోవడం జరిగినది. అంతే కాకుండా ఈ కళాశాల లో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం లో స్టేట్ రెండవ ర్యాంక్ సాధించిన నందిని కి పదివేల రూపాయల క్యాష్ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం రోజున తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్ మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ దార మధు ప్రిన్సిపాల్ ను మర్యాద పూర్వకంగా కలిసి సావిత్రిబాయిపూలే చిత్రపటం ఉన్న టి జి పి ఏ మెమెంటో తో సత్కారం చేసి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో టి జి పి ఏ జిల్లా ఇంచార్జీ నగునూరి చందు, బోధన, బోధనేతరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలి



**చురకలు విలేకరి, రాయికల్, ఆగస్టు 26 :** పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కల్లూరు సంతోష్ అన్నారు.మంగళవారం రాయికల్ మండలం ఇటిక్యాల్ మోడల్ స్కూల్ విద్యార్థులు తయారుచేసిన మట్టి వినాయక ప్రతిమలను గ్రామాల్లో పంపిణీ చేశారు. జిప్సం లాంటి వైట్ సిమెంట్తో వినాయక ప్రతిమల తయారీతో నిమజ్జనం అనంతరం నీటిలో కరగడానికి సమయం తీసుకోవడమే కాకుండా రసాయనాలతో నీరు కలుషితం అవుతుందన్నారు. మట్టి ప్రతిమలతో గాలి, నీరు, నేల ఎలాంటి కలుషితం కావని భవిష్యత్తులో మట్టి ప్రతిమలని పూజించాలని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ పై గ్రామస్తులకు అవగాహన కల్పించిన మట్టి ప్రతిమలను పంపిణీ చేసిన విద్యార్థులను మోడల్ స్కూల్ ఉపాధ్యాయులను గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సయ్య,ఊరేడి రమేష్,ఉష, నరేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక రీచ్ రద్దు చేయాలని గ్రామస్తుల ఆందోళన



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 26 :** మెట్‌పల్లి మండలం లోని ఆత్మకూర్ పెద్ద వాగుపై ఏర్పాటు చేసిన ఇసుక రీచ్‌ను రద్దు చేయాలంటూ మంగళవారం గ్రామస్తులు,మహిళ సంఘాలు పెద్దవాగు కు వెళ్ళే రోడ్డు పై బైఠాయించి రాస్తారోక చేస్తూ నినాదాలు చేశారు.ఈ మేరకు మహిళా సంఘాలు వారు మాట్లాడుతూ ఇసుక రీచ్ నుంచి జరుగుతున్న ఇసుక రవాణా ఆపివేసి తమకు న్యాయం చేయాలంటూ ఇసుక రీచ్ వల్ల భూగర్భజలాలు అడుగంటుక పోయి వ్యవసాయానికి తీరని నష్టం కలిగిస్తుందని తెలిపారు.ఇసుక రీచ్ రద్దుకై అధికారులకు,నాయకులకు వినతిపత్రలు ఇచ్చిన ప్రయోజనం లేదని గ్రామస్తులం దరం ఏకగ్రీవంగా తీర్మానం చేసి ప్రజావాణిలో పిర్యాదు చేసినట్లు మాట్లాడారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రాబోయే రోజుల్లో వ్యవసాయానికి నీటి కష్టాలు లేకండా గ్రామస్తుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఇసుక రీచ్ రద్దు చేయాలని మహిళలు,గ్రామస్తులు కోరారు.

## మట్టి వినాయక విగ్రహాల పంపిణీ



**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 26 :** ధర్మపురి పట్టణంలోని 11వ వార్డులో మంగళవారం ఉచితంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. 11వ వార్డు మాజీ కౌన్సిలర్ జక్కు పద్మ రవీందర్ అదేవిధంగా ఒకటో వార్డులో బిజెపి పట్టణాధ్యక్షుడు గాజు భాస్కర్ ఆధ్వర్యంలో విగ్రహాల పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణ భాగంగా మట్టి విగ్రహాలని పూజించాలని వాడవాడల మట్టి విగ్రహాలని ప్రతిష్టించాలని వారు కోరారు.

# వృత్తి విద్యతోనే యువతకు ఉపాధి అవకాశాలు

**-యువత సేవా భావం అలవర్చుకోవాలి**
**-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**చురకలు విలేకరి, రాయికల్, ఆగస్టు 26 :** వృత్తి విద్య కోర్సులతోనే యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.మంగళవారం రాయికల్ పట్టణంలోని చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ భవనంలో జీఎంఆర్ వరలక్ష్మి,ప్రతిమ ఫౌండేషన్ సంయుక్తం గా అందిస్తున్న ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్, టైలరింగ్, హెూం ఎయిడ్ హెల్త్ కోర్సుల్లో శిక్షణ పూర్తి చేసుకున్న నిరుద్యోగ యువతీ,యువకులకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ధృవీకరణ పత్రాలు పంపిణీ చేశారు. నైపుణ్య శిక్షణ పొందుతున్న తరగతి గదులను వసతులు,శిక్షణ పద్దతులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ పొందుతున్న కోర్సుల్లో వృత్తి నైపుణ్యాలు నేర్చుకుంటూ యువత సేవ భావాన్ని అలవర్చుకుంటే ప్రగతి పతంలో దూసుకెళ్లి అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబడతారని అన్నారు. పలు కోర్సుల్లో శిక్షణ పొందిన నిరుద్యోగ యువత,స్వయం ఉపాధి కోర్సులతోపాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని, నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.హెూం ఎయిడ్ హెల్త్ కోర్స్ యువతులు సేవాభావాన్ని అలవర్చుకుంటూ ఉద్యోగాల్లో స్థిర పడాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.మనోహర్,చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ ఇంచార్జీ ఏ.ఎం.రాజురెడ్డి, జీఎంఆర్ ఫౌండేషన్ ప్రోగ్రాం అధికారి సాయి శ్రీనివాస్, ప్రిన్సిపల్ మహేష్,ప్రతిమ ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ గీతారెడ్డి, ఆర్గనైజర్ నాగిరెడ్డి రఘుపతి,జీఎంఆర్ సిబ్బంది ప్రమోద్, నాగేంధర్,చిరంజీవి, కృష్ణవేణి,వనిత, ఏఎంసి చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, స్థానిక నాయకులు, యువతీ, యువకులకు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలను సన్మానించిన
# ఏఎంసీ చైర్మన్ షేక సాబేరా బేగం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 26 :** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కేకే కన్వెన్షన్ హాల్లో నేతన్న పొదుపు(త్రిఫ్ట్ ఫండ్)నిధుల విడుదల కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, చేనేత,జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఎల్లారెడ్డిపేట మండలం బొప్పపూర్ ఎఎంసి చైర్మన్ షేక్ సాబేరా బేగంగొన్ శాలువతో సన్మానించారు. వేదికపై వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఉన్నారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సాబేరా బేగంకు కృతజ్ఞతలు తెలిపారు.అక్కడ ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఉన్నారు.

# రైతుల అవసరాల మేరకు యూరియా సరఫరా

**-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**చురకలు ప్రతినిధి,జగిత్యాల, ఆగస్టు 26 :** జగిత్యాల జిల్లా యూరియా సరఫరా రైతులకు సరిపడ అందించడం కొరకు ప్రభుత్వం కృషి చేస్తుందని రైతులు ఆందోళన చెందాల్సినఅవసరం లేదని రాష్ట్ర ఎస్సి, ఎస్టీ, మైనార్టీ,వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ రైతులకు భరోసా ఇచ్చారు.జగిత్యాల జిల్లాలోని కలెక్టరేట్ మీటింగ్ హాల్లో జిల్లా వ్యవసాయశాఖ అధికారి,జిల్లా కో-ఆపరేటివ్ అధికారి,డిఏఓ,డిసిఓ,మండల వ్యవసాయ అదికారులు, ప్యాక్స్ సీఈఓలతో మంగళవారం సమీక్ష సమావేశం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నిర్వహించగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పాల్గొన్నారు.ఈ సందర్భం గా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని యూరియా ఎరువుల సరఫరా సక్రమంగా జరుగుతోందన్నారు.జగిత్యాల జిల్లాలో మొత్తం 20 మండలాలు, 51 ప్యాక్స్‌ల (మొత్తం 97 అవుట్లెట్లు) ద్వారా రైతులకు ఎరువులు అందజేస్తున్నామ న్నారు.గత 2024 ఆగస్టు వరకు: 27,479 మెట్రిక్ టన్నులు (6,10,644 సంచులు) 2025 -26 2: 25,502 (5,66,716),2,03,854 మంది లబ్ది పొందిన రైతులు ఉన్నారని తెలిపారు. సొసైటీలకు మొత్తం సరఫరాలో 63 శాతం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా ఇప్పటి వరకు పంపిణి చేసామని లక్ష్మణ్కుమార్ వివరించారు. 2024 ఆగస్టు వరకు 13,942 మెట్రిక్



టన్నులు (3,09,822 సందులు), లబ్దిపొందిన రైతులు- 98,806, 2025 ఆగస్టు 26 వరకు 16,049 మెట్రిక్ టన్నులు (3,56,645 సంచులు),లబ్దిపొందిన రైతులు 1,27,694 మంది కాగా జిల్లాలో యూరియా సరఫరా నిరంతరం కొనసాగుతోందన్నారు.గత సంవత్సరంతో పోలిస్తే రైతుల సంఖ్య గణనీయంగా పెరిగిందనీ మంత్రి తెలిపారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్యాక్స్,ప్రైవేట్ అవుట్ లెట్ల ద్వారా సమృద్ధిగా ఎరువులు అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి. భాస్కర్,డిసిఓ మనోజ్ కుమార్, సంబంధిత మండల వ్యవసాయ అదికారులు,ప్యాక్స్ సీఈఓలు పాల్గొన్నారు.

## పిసిసి అధ్యక్షుడిపై బండి సంజయ్
# చేసే ఆరోపణలన్నీ తొండి ఆరోపణలే

**-సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 26 :** పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా పక్కదారి పట్టిస్తున్న కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ చేస్తున్న ఆరోపణలన్నీ తొండి ఆరోపణలే అని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.42 శాతం రిజర్వేషన్ లో మైనారిటీలకు పది శాతం అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని,ఓట్ చోరీ జరుగుతుందంటే ఓటు వేసిన అందరినీ అవమానపరచినట్లని తప్పుడు ప్రచారం చేస్తున్నారని దేవుళ్లపై వ్యాఖ్యలు చేయకున్నా చేసినట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఈ విధంగా సమాధానం చెప్పలేక తప్పుడు ప్రచారం చేయడం పక్క దారి పట్టించడం బండి సంజయ్ కుమార్ కు వెన్నతో పెట్టిన విద్య అని నరేందర్ రెడ్డి ఆరోపించారు.ఒక బీసీ నాయకుడు 45 సంవత్సరాలుగా ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని నిబద్ధతతో కాంగ్రెస్ పార్టీలో పని చేస్తూ రాష్ట్ర అధ్యక్షుడైన మహేష్ కుమార్ గౌడ్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని కాంగ్రెస్ పార్టీని బిచ్చగాళ్ల పార్టీ అని మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని దిష్టి బొమ్మలు ఫ్లెక్సీలు కాలపెట్టడం మేము మొదలు పెడితే మీరు తట్టుకోలేరని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఇప్పటికైనా బండి సంజయ్ కుమార్ 42 శాతం రిజర్వేషన్,ఓట్ చోరీ ఈ రెండు అంశాలపై ప్రజలకు మీ వైఖరి స్పష్టం చేయాలని నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ విలేకరుల సమావేశంలో ఎండి తాజ్,జీడి రమేష్,పెద్దగారి తిరుపతి,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,అస్థాపురం రమేష్,శభాన మహమ్మద్, ఊరడి లత,యనమల మంజుల,కిరణ్ రెడ్డి,మాసుం ఖాన్,తోట అంజయ్య,కొట్టె ప్రభాకర్, మామిడి సత్యనారాయణ రెడ్డి,ఇర్ఫాన్,హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ నేరాల నివారణ పై విద్యార్థులకు అవగాహన

**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 26 :** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ డీఎస్పీ వెంకటరమణ గారి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎస్కెఎన్ఆర్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల లో విద్యార్థులకు సైబర్ నేరాల నివారణ పై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎస్పీ వెంకటరమణ మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో సాంకేతిక పరి జ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా విపరీతంగా పెరుగుతున్నాయని విద్యార్థులకు వివరించారు.యువత ఎక్కువగా సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమ్స్, బ్యాంకింగ్ యాప్‌లు, డిజిటల్ లావాదేవీలను వినియోగిస్తున్నందున వారిని టార్గెట్ చేస్తూ నేరస్తులు కొత్త కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. తెలియని వ్యక్తుల ఫ్రెండ్ రిక్వెస్టులు అంగీకరించకూడదని,వ్యక్తిగత ఫోటోలు, వివరాలను షేర్




చేయకూడదని సూచించారు.బ్యాంకు అకౌంట్, డెబిట్/క్రెడిట్ కార్డు,ఓటీపీ నంబర్లను ఎవరితోనూ పంచుకోవద్దని హెచ్చరించారు.ఫిషింగ్ / ఫేక్ వెబ్‌సైట్లు,అను మానాస్పద లింకులు క్లిక్ చేయకుండా జాగ్రత్త పడాలని సూచించారు.సైబర్ బుల్లీయింగ్,ఆన్‌లైన్ వేధింపులు ఎదురైనప్పుడు నిశ్శబ్దంగా ఉండకుండా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.మొబైల్ ఫోన్ భద్రతకు అవసరమైన యాప్‌లను మాత్రమే డౌన్‌లోడ్ చేసుకోవాలని, ఫోన్‌లో బలమైన పాస్‌వర్డ్‌లు పెట్టాలని విద్యార్థులకు సూచించారు.బిజినెస్ & ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్ ఎక్కువ లాభాలు వస్తాయని చెబుతూ ఆన్‌లైన్‌లో పెట్టుబడులు పెట్టమని ప్రలోభపెడతారు. తెలియని వెబ్‌సైట్లలో, యాప్‌లలో ఇన్వెస్ట్ చేయవద్దని విద్యార్థులకు సూచించారు. పార్ట్ టైం జాబ్ స్కామ్స్ సులభంగా డబ్బు సంపాదించండి" అనే పేరుతో మెసేజ్‌లు, యాప్‌లు పంపించి మోసాలు చేస్తున్నారు.ఐడెంటిటీ తెఫ్ట్ (ఫ్రాడ్స్) వ్యక్తిగత వివరాలు,ఆధార్,పాన్ కార్డ్ ఫోటోలు దొంగిలించి మోసాలకు ఉపయోగిస్తున్నారు.ఆధార్, పాన్, బ్యాంక్ ఖాతా వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు.లోన్ ఫ్రాడ్ – ఫేక్ లోన్ అప్స్‌లి లోన్ ఇస్తామని చెప్పి ఫేక్ యాప్‌లు డౌన్‌లోడ్ చేయించి,తర్వాత వడ్డీ పేరుతో వేధింపులు చేస్తున్నారు. ప్లేస్టోర్ నుండి రిజిస్టర్ అయిన యాప్ లు మాత్రమే వాడాలని సూచించారు. అడ్వర్టైస్మెంట్ పోర్టల్ (ఫ్రాడ్స్), ఓఎల్ఎక్స్ , క్వికర్, ఫేస్బుక్ మార్కెట్ప్లేస్ లాంటి పోర్టల్స్ ద్వారా నకిలీ కొనుగోలు/ అమ్మకాల మోసాలు చేస్తున్నారు. ముందుగా డబ్బు చెల్లించవద్దని, సరుకు ను చూసిన తర్వాతే డీల్ చేయాలని తెలిపారు. ఆన్లైన్ సేఫ్టీ టిప్స్, పాస్‌వర్డ్ లు ఎప్పుడూ ఎవరికి చెప్పకూడదు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్ నెంబర్ లేదా డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ.సైబర్‌క్రైమ్.జీఓవి.ఇన్ వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు.కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ సేఫ్టీ విషయంలో జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని, డీఎస్పీ సూచనలను గమనించి ఆచరణ లో పెట్టాలని సూచించారు.కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ డీలర్లకు ప్రశంసా పత్రాలు పంపిణీ

**-కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట,ఆగస్టు 26 :** గత ఏడాది నుంచి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ సర్వీస్ ఫర్ ఇన్‌పుట్ డీలర్స్ పేరిట ఫర్టిలైజర్ డీలర్లు తీసుకున్న శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన వారికి కలెక్టర్ సందీప్‌కుమార్ ప్రశంసా పత్రాలను అందించారు.శిక్షణ పొందిన వారికి పెట్టిన పరీక్షల్లో ఉత్తమ ప్రతిభను చూపిన వారికి కలెక్టర్, జిల్లా వ్యవసాయాధికారి అఫ్జల్ బేగం చేతుల మీదుగా దేసీ(డీఏఈఎస్ఐ) ప్రశంసా పత్రాలను అందుకున్నారు. అందుకున్న వారిలో మండలానికి చెందిన బొమ్మకంటి రవీందర్ గుప్తా , సింగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి,చేపూరి శ్రీకర్ గుప్తా,మెండే శ్రీనివాస్ యాదవ్,రామ బిక్షపతి,గంజి వేణు, బొమ్మకంటి అశోక్,పెంద్యాల సంతోష్‌రెడ్డి,సాయిచరణ్,పెంజర్ల శ్రీశైలం ఉన్నారు.